తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
9 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 96
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ఎవరు పడితే వారు జర్నలిస్ట్ అవతారం



### ఏదిపడితే అది యూట్యూబుల్లో ప్రచారం

- జర్నలిస్టులు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారు
- జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత
- రవీంద్ర భారతి కార్యక్రమంలో పెత్త ఎత్తున జర్నలిస్టుల హాజరు

అసలు జర్నలిస్టులు.. ఎవరు మీరే తేల్చండి

హైదరాబాద్-తరంగాలు ,

ఎవరుపడితే వారు జర్నలిస్టులుగా అవతారమెత్తి, జర్నలిస్ట్ వృత్తికే కళంకంగా మారారని, అంటి వారిని దూరం పెట్టాల్సిన బాద్యత అసలు జర్నలిస్టులపైన ఉందని సిఎం రేవంతం రెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు, వారి ప్రయోజనాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఎవరు జర్నలిస్టులో తెలియని పరిస్థితి ఇప్పుడు దాపురించిందని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్

-మిగతా 2 లో



## వరదబాధిత ప్రాంతాల్లో కేంద్రమంత్రుల పర్యటన

- బాధితులకు అండగా ఉంటామని కిషన్ రెడ్డి హామీ
- వరద సమయాల్లో రాజకీయాలు తగవు
- బీఆర్ఎస్‌కు చురకలంటించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్-ఖమ్మం

ఖమ్మం జిల్లాలో గత వారం రోజుల నుంచి భారీ వర్షం కురుస్తోంది. వానలు దంచికొడుతుండటంతో ఖమ్మం జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. వరద కాలనీలను నీరు ముంచెత్తడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఆదివారం వరద ప్రభావిత ప్రాంతాల్లో

-మిగతా 2 లో



## యూఎస్‌లో రాహుల్

- మూడు రోజుల పర్యటన
- స్వాగతం పలికిన ప్రవాసీ భారతీయులు, ఐఓసీ సభ్యులు
- రెండు దేశాల బంధాన్ని బలోపేతం చేసే చర్చల కోసం ఆసక్తిగా చూస్తున్నా రాహుల్


న్యూఢిల్లీ

కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ యూఎస్ పర్యటన మొదలైంది. ఆదివారం ఆయన యూఎస్‌లో అడుగు పెట్టారు. మూడు రోజుల పాటు ఆ దేశంలో రాహుల్ పర్యటించనున్నారు. ఆయన రాక సందర్భ ంగా అక్కడి ప్రవాసీ భారతీయులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్(ఐఓంసీ) సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. యూఎస్ పర్యటనలో తనకు స్వాగతం పలికిన చిత్రాలను

-మిగతా 2 లో

## బంగాళా ఖాతంలో వాయుగుండం


- పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఎక్కువ ప్రాంతాలకు మోస్తరు వర్ష సూచన



తరంగాలు హైదరాబాద్ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం సోమవారం నాడు తీవ్ర వాయుగుండంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. సోమవారం సాయంత్రం, రాత్రి సమయంలో అది పూరి-దీఘాల

-మిగతా 2 లో

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దూకుడు



- ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాల కూల్చివేత
- దాదాపు మాయమైన మాదాపూర్ సున్నం చెరువు
- సున్నం చెరువును పూడ్చి..బోర్లు వేసి నీటి వ్యాపారం
- అమీన్‌పూర్‌లో ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు నేలమట్టం
- ఆదివారం తెల్లవారుజాము నుంచే కూల్చివేతలు

హైదరాబాద్-మియాపూర్/అమీన్‌పూర్

ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తున్నది. రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ఆదివారం తెల్లవారుజామున నుంచే కూల్చివేతలను అధికారులు ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని సున్నం చెరువులో అక్రమ

-మిగతా 2 లో



ఎమ్మెల్యేల అనర్హతపై

## నేడు హైకోర్టు తీర్పు

హైదరాబాద్

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు నేడు నిర్ణయం వెల్లడించనుంది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు సహా పలువురిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. దీంతో కోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

-మిగతా 2 లో



## సురేందర్ రెడ్డిది ముమ్మాటికీ ఆత్మహత్యే

రుణమాఫీ కాకపోవడం వల్లనే బలవన్మరణం

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ

హైదరాబాద్,

మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేసుకున్న సురేందర్ రెడ్డిది ఆత్మహత్య కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించిన అంశంపై హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం చేస్తున్న వంచన, దుర్మార్గ పద్ధతులపై, అన్నదాతల పట్ల ఆవేదనతో మాట్లాడుతున్నాను. నిన్న రైతు

-మిగతా 2 లో



## డేంజర్ జోన్‌లో ఖమ్మం

మరోమారు మున్నేరుకు వరద హెచ్చరిక

హైదరాబాద్-ఖమ్మం,

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో ఖమ్మంలోని మున్నేరుకు వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రస్తుతం ప్రవాహం 16 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 24 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. అధికారులు వరద ప్రభావిత కాలనీల్లోని బ

-మిగతా 2 లో

## బుడమేరు గండ్లు పూడ్చివేత



- ఇంకా అడుగులోతు నీటిలోనే పల్లపు ప్రాంతాలు
- కేసరపల్లి వద్ద మరో గండి
- రియల్ ఎస్టేట్ వ్యాపారి గల్లంతు

హైదరాబాద్-విజయవాడ

ఎన్‌టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్-కవులూరు వద్ద బుడమేరుకు పడిన మూడు గండ్లను ఎట్టకేలకు పూడ్చి వేశారు. రెండు గండ్లను నాలుగు రోజుల క్రితమే పూడ్చి వేసిన అధికారులు మూడో గండి పూడ్చివేతను శనివారం మధ్యాహ్నానికి పూర్తి చేశారు. ఈ గండ్లను సంప్రదాయ పద్ధతిలోనే పూడ్చి వేశారు. అయితే, విజయవాడ దిగువన కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి వద్ద ఆదివారం బుడమేరుకు మరో భారీ గండిపడింది. బుడమేరులో కారుతో సహా కొట్టుకుపోయిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గల్లంలయ్యారు. మొదటి రెండు గండ్ల పూడ్చివేతకు దాదాపు 50 వేల టన్నుల

-మిగతా 2 లో

# ఎవరుపడితే వారు జర్నలిస్ట్ అవతారం

(మొదటి తరువాయి)

సొసైటీకి ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన అధికారిక పత్రాలను ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అధికారికంగా పట్టా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కొంతమంది జర్నలిస్ట్‌లు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్ట్‌లు హద్దులు దాటి వ్యవహారించకూడదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..కొంతమంది జర్నలిస్టులు చీఫ్ మినిస్టర్‌ను చీఫ్ మినిస్టర్ అంటూ కుర్చీకు ఉన్న గౌరవం పోగొడుతున్నారు. వ్యక్తి నచ్చక పోవచ్చు వ్యవస్థలో గౌరవప్రదమైన పదవికి విలువ ఇవ్వాలి. ఎదుటి వారు విలువలు దాటితే మేము దాటుతాం. అక్రిడిటేషన్ విషయంలో ఈసారి కచ్చితంగా నిబంధనలు ఉంటాయి. జర్నలిస్ట్‌లకు పార్లమెంటరీ పార్టీ వ్యవస్థలో చాలా గౌరవ మర్యాదలు ఉంటాయి.



ఇక్కడ ఉన్న వారు ఎలా ఉన్నారో ఆలోచన చేయాలి. కొన్ని సందర్భాల్లో చిట్‌చాట్‌లను సైతం ఇంకొకలాగా రాస్తున్నారు. గతంలో గాంధీ భవన్‌లో సన్నిహితంగా మాట్లాడిన మాటలను రికార్డు చేసిన సందర్భాలు ఉన్నాయి. అందుకోసమే జర్నలిస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి వస్తోంది. ఆరోగ్య శ్రీ కార్డుల విషయంలో ఎవరికి ఎలాంటి అపోహాలు అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.సమాజంలో జర్నలిస్ట్‌ల సమస్యలను దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆనాడే గుర్తించారని తెలిపారు. 11 వందలమంది జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం సంతోషమని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కొంతమంది బాధ్యతగా వ్యవహరించడం లేదని అన్నారు. రాష్ట్ర విభజన లాంటి అంశాన్నే కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు తమ ప్రభుత్వంలో త్వరగా పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థలాల స్వాధీన పత్రం అందచేస్తున్నామని అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న దాని పరిష్కారానికి మాత్రమే తాము పని చేస్తామని

# వరదబాధిత ప్రాంతాల్లో కేంద్రమంత్రుల పర్యటన

(మొదటి తరువాయి)

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డిలు పర్యటించి బాధితులకు అండగా కేంద్ర ప్రభుత్వం ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.... ఇలాంటి విపత్కర సమయంలో రాజకీయాలు ముఖ్యం కాదని.. ప్రజలను కాపాడటమే ముఖ్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిర్మలాయపాలెం మండలం రాకాసి తండాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధితులను పరామర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చాలా జిల్లాలు జలమయమయ్యాయని చెప్పారు. వరదలకు నష్టపోయిన వారికి అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి మొన్న వ్యవసాయ శాఖ మంత్రి, ఈరోజు కిషన్ రెడ్డి వచ్చి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారని తెలిపారు. కేంద్ర బృందం వచ్చి నష్టాన్ని అంచనా వేసి పంపించాలని కిషన్ రెడ్డి సెక్రటరీకి వరద సాయంపై కీలక ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఇక్కడ జరిగిన విపత్తుని దేశ విపత్తుగా తీసుకోవాలని కేంద్రాన్ని మంత్రి పొంగులేటి కోరారు. ఈ సమయంలో రాజకీయాలు ముఖ్యం కాదు, ప్రజలను కాపాడటమే ముఖ్యమని.. కేంద్ర ప్రభుత్వం చేయూత ఇస్తోందని వివరించారు. తెలంగాణ అంటే గతంలో లాగా ధనిక రాష్ట్రం కాదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి తెలియజేశామని చెప్పారు. విపత్తు మొదలైన రోజే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ శవాల మీద చిల్లర ఏరుకుంటోందని విమర్శలు చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్షం ప్రజలను ఆదుకోకుండా కూడా రాజకీయ లబ్ది కోసం పాకులాడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపణలు చేశారు.

# చెరువుల ఆక్రమణలపై హైడ్రా దూకుడు

(మొదటి తరువాయి)

నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో నిర్మించిన శాశ్వత భవనాలు మూడింటిని, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భారీ షెడ్లు 16కు పైగా నేలమట్టం చేశారు. గతంలో ఈ చెరువు కబ్జాలకు గురవుతుందని ప్రజాసంఘాల నాయకులు.. వివిధ శాఖల అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన హైడ్రా ఆదివారం ఉదయం కూల్చివేతలను ప్రారంభించింది. ఒకవైపు కూల్చివేతలు చేపడుతుండగా చాలా రోజులుగా ఇక్కడ నివాసం ఉంటున్నామని, తమకు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేతలు చేపడతారని స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే భారీ పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు కూల్చివేతలను పూర్తి చేశారు. శేరిలింగంపల్లి మండలపరిధిలో 26 ఎకరాల్లో విస్తరించి ఉన్న సున్నం చెరువు.. దాదాపు మాయమైపోయిందనే చెప్పాలి. ఈ చెరువు చాలాకాలంగా కబ్జాలకు గురవుతోంది. 2013లో సర్వే నిర్వహించిన ఇరిగేషన్ అధికారులు ఈ చెరువులో 15.23 ఎకరాల్లో నీళ్లు ఉన్నాయని నిర్ధారించారు. 2013లో హెచ్ఎండీఏ 4805 ఐడీ నంబర్ ఇచ్చింది. చెరువు ఎన్టీఎల్ పరిధిలోనే సర్వే నంబర్ 13, సర్వే నంబర్ 14, సర్వే నంబర్ 16 ఉన్నట్టుగా నిర్ధారించింది. ఆ సర్వే నంబర్లలోనే బఫర్ జోన్లు ఉన్నాయి. సున్నం చెరువు ఎన్డీఎల్, బఫర్ జోన్‌లను నిర్ధారిస్తూ 2014 మే 14న నోటిఫికేషన్ జారీ చేశారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్ధారించిన ఎన్టీఎల్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కొందరు కబ్జారాయుళ్లు దాన్ని ముందుకు జరపగా.. ఇంకొందరు ఫెన్సింగే లేకుండా చేశారు. సర్వే నంబర్ 13, 14ల్లో చెరువు భూమి లేకుండా చేయగా, ప్రస్తుతం సర్వే నంబర్ 16పై కబ్జారాయుళ్ల కన్నుపడింది. ఎన్టీఎల్, బఫర్‌జోన్ లేకుండా చేయడానికి గత బీఆర్ఎస్ నేతల సూచనల మేరకు ఇలా రోడ్డు నిర్మించారన్న ఆరోపణలూ ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ మండలం అల్లాపూర్ రెవెన్యూ పరిధిలోకి వచ్చే ఈ చెరువు, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని గుంట్లబేగంపేట రెవెన్యూ పరిధిలోనూ కొంత ఉంటుంది. రెండు జిల్లాల యంత్రాంగం పట్టించుకోకపోవడంతో కబ్జాకు గురైంది. అంతేకాదు, ఒకవైపు అక్రమ నిర్మాణాలు, మరోవైపు చెరువు పరిసర ప్రాంతాలను మట్టితో కప్పి బోర్లు వేసి నీటి వ్యాపారం చేస్తున్నారు. గతంలో రెవిన్యూ అధికారులు అడపాదడప నీటి వ్యాపారంపై చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఒక్క సున్నం చెరువులోనే 700 ట్యాంకర్లతో వ్యాపారం జరుగుతుందని గతంలో అనేక ఆరోపణలు వచ్చినా పట్టించుకోలేదు. దుండిగల్‌లోని కొత్వా చెరువులో ఆక్రమంగా నిర్మిస్తున్న 11 డూప్లేక్స్ విల్లాలను అధికారులు తొలగించి రెండు ఎకరాల చెరువును తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అ

# డేంజర్ జోన్‌లో ఖమ్మం

(మొదటి తరువాయి)

ాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతం డేంజర్ జోన్‌లో ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రికి మళ్లీ వరద వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రెండు రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లన్నీ బ్లాక్ చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మంలోని వరద ప్రాంతాల్లో నేడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించనున్నారు. 16వ డివిజన్ దంసాలపురం, తిరుమలాయ పాలెం, రాకాసి తండాలో పరిస్థితులను ఆయన పరిశీలించనున్నారు. వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



చేయనున్నారు. ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు. శనివారం రాత్రి మున్నేరు ముంపు ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించారు. ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఆదివారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రానున్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. వరద తీవ్రత పెరిగినా ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆదివారం రాత్రి కలెక్టర్, సీపీ ముంపు కాలనీల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. మరోవైపు ఎగువన ఉన్న మహబూబాబాద్, గార్ల, బయ్యారం మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది.

# బంగాళా ఖాతంలో తీవ్ర వాయుగుండం

(మొదటి తరువాయి)

మధ్య తీరం దాటే అవకాశం ఉందనీ, అది పశ్చిమ, వాయువ్య దిశగా సాగుతూ బెంగాల్, జార?ండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగే సూచనలున్నాయని తెలిపారు. తెలంగాణ మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయని చెప్పారు. వీటి ప్రభావం వల్ల రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయనీ, పలుజిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. గాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొన్నారు. కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడొచ్చు. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశముంది.

# యూఎస్‌లో రాహుల్

(మొదటి తరువాయి)

సోషల్ మీడియా వేదికగా రాహుల్ పంచుకు న్నారు. టెక్సాస్, డల్లాస్‌లో తనకు లభించిన స్వాగతం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నానని రాహుల్ రాసుకొచ్చారు. ఈ పర్యటనలో రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే అర్ధవంతమైన చర్చలు, అంతర్‌దృష్టితో కూడిన సంభాషణలలో పాల్గొనేందుకు తాను ఎంతో ఆసక్తితో చూస్తున్నానని ఆయన వివరించారు. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత అమెరికా పర్యటనకు రావటం రాహుల్‌కు ఇదే తొలిసారి. ఆదివారం డల్లాస్, టెక్సాస్‌లో, 9,10 తేదీలలో వాషింగ్టన్ డిసి లలో రాహుల్ పర్యటిం చనున్నారు. కాగా, రాహుల్ వెంట ఐఓసీ చీఫ్ శామ్ పిట్రోడా ఉన్నారు.ం

# సురేందర్ రెడ్డిది ముమ్మాటికీ ఆత్మహత్యే

(మొదటి తరువాయి)

సురేందర్ రెడ్డి రుణమాఫీ జరగలేదని ఆత్మహత్య చేసుకున్నారు. మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు చెట్టుకు ఉరేసుకున్నాడు. 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రైతుల పాలిట యమపాశంగా మారింది. దానికి సాక్ష్యం సురేంద్ రెడ్డి ఆత్మహత్య. ఆయన తన సూసైడ్ నోట్‌లో స్పష్టంగా రాశారు. బ్యాంక్ పాస్ బుక్ మీదనే సూసైడ్ నోట్ రాశారు. నా చావుకు కారణం క్రాప్ లోన్ మాఫీ కాకపోవడం. నా చావుకు కారణం క్రాప్ లోన్ చిచ్చు. సురేందర్ రెడ్డితో పాటు ఆయన తల్లి.. ఇద్దరు ఒకే రేషన్ కార్డులో ఉండడం వల్ల రుణమాఫీ కావడం లేదు. ఇద్దరికి క్రాప్ లోన్ ఉంది. రేషన్ కార్డు ఒకటే ఉండడంతో ఒక్కరికే రుణమాఫీ అవుతుందని అన్నారు. దాంతో తీవ్ర కలత చెంది సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని హరీశ్‌రావు తెలిపారు. ఈ సూసైడ్ నోట్ సాక్షిగా రేవంత్ రెడ్డిని అడుగుతున్నా.. పంద్రాగస్టు నాడు రుణమాఫీ అయిపోయిందని చెప్పావు..? అయిపోతే సురేందర్ రెడ్డి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు. మీరే చెప్పారు కదా రేషన్ కార్డుతో లింక్ లేదని. రుణమాఫీ గైడ్ లైన్స్ వచ్చిన రోజే అసెంబ్లీలో ప్రెస్ మీట్ పెడితే.. రేషన్ కార్డుతో లింక్ లేదని కొద్ది గంటలకు చెప్పారు. కానీ లింక్ ఉన్నది.. కాబట్టే బ్యాంక్ మేనేజర్లు రేషన్ కార్డు ప్రకారం రుణమాఫీ చేశారు. అందుకే సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేతలకు పొంతన లేదని స్పష్టమవుతుంది. రుణమాఫీ లబ్దిదారులను ఆంక్షల పేరుతో వేధిస్తున్నవ్. నీవు పన్నిన పన్నాగం రైతుల మెడకు ఉరి తాడైందని మండిపడ్డారు. ఈ 9 నెలల కాలంలోనే 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డిని చూసి ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నీ పాలన ఎలా ఉందంటే ఎన్నికల ముందు ఒక మాట, కుర్చీ ఎక్కిన తర్వాత ఒక మాట, బ్జడెట్‌లో ఒక మాట, పార్లమెంట్ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ఒక మాట.. పూటకో మాట మాట్లాడుతున్నావ్. పొద్దు తిరుగుడు పువ్వు కంటే వేగంగా మారుతున్నవ్. ఊసరవెల్లులు కూడా నిన్ను చూసి సిగ్గుపడుతున్నాయి. ఎన్నికల ముందు ఏం చెప్పవ్.. అప్పులు తెచ్చుకోండి డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నావ్.. కుటుంబానికి ఒక్కరికే చేస్తా అని చెప్పలేదు కదా..? అని హరీశ్‌రావు నిలదీశారు.

# బుడమేరు గండ్లు పూడ్చివేత

(మొదటి తరువాయి)

మెటీరియల్ వినియోగించారు. బుడమేరు కరకట్ట పనులు ఇంకా కొనసాగుతున్నాయి. వరద మరింత పెరగకుండా ఉండేందుకు కరకట్టను మరో నాలుగు అడుగులు ఎత్తు పెంచేందుకు రెండో లేయర్ పనులను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో శనివారం నుండి కురుస్తున్న వర్షాలతో బుడమేరులో ఇంకా మూడడుగుల మేర సుమారు మూడు వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. గండ్లు పూడ్చివేత పనులను ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రేయింబళ్లు దగ్గరుండి పర్యవేక్షించారు. కరకట్ట పటిష్టత పనులను కూడా ఆయన పర్యవేక్షిస్తున్నారు. ఆర్మీ, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

**తగ్గిన వరద ఉధృతి** బుడమేరు ప్రధాన గండ్ల పూడ్చివేతతో ముంపు ప్రాంతాల్లో వరద నీరు తగ్గింది. ముంపు నుంచి కొద్దిగా తేరుకుంటున్నారు. పునరావాస కేంద్రాలు, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో తలదాచుకున్నవారు తమ ఇళ్లకు తిరిగి వెళ్తున్నారు. అయితే, శనివారం నుంచి కురుస్తున్న వర్షాలతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి మంత్రి లోకేష్ సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. 2 వేల ఎకరాల్లో పంటలు మునక బుడమేరుకు మరో భారీ గండిపడడంతో రెండు వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. జగనన్న కాలనీ నీటిలో తేలియాడుతోంది. మచిలీపట్నం మండలం హుస్సేన్‌పాలెం గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కలిదిండి ఫణికృష్ణ (40) హైదరాబాద్ నుండి కారులో గన్నవరం-కంకిపాడు ప్రధాన రహదారిలో వస్తుండగా పొంగిపొర్లుతున్న బుడమేరులో కారుతో సహా కొట్టుకుపోయి గల్లంతయ్యారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# మత సామరస్యాన్ని చాటిన బీ.ఆర్.ఎస్ ముస్లిం నాయకుడు రఫీ

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

బీ.ఆర్.ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీకి చెందిన ముస్లిం మైనారిటీ నాయకుడు రఫీ, మత సామరస్యాన్ని చాటుతూ, దామరచర్ల మండలంలో జరిగిన గణేష్ ఉత్సవాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన, దామరచర్ల గ్రామంలోని పీర్ల చావిడి ఏరియాలో ఫ్రెండ్స్ యూత్ కమిటీకి 7 అడుగుల వినాయక విగ్రహాన్ని దాదాపు ?12,000 విలువతో అందజేసి, దాతగా నిలిచారు. ఈ సందర్భంలో రఫీ అనేక యూత్ కమిటీలకు విభిన్న మాతాలకు చెందిన గణేష్ ఉత్సవాలకు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఎర్రణాం కాలనీలో గణేష్ యూత్ కి 10,000, ముత్యాలమ్మ కాలనీ యూత్ కి 6,000, వడ్డెర కాలనీ యూత్ కి 5,000, ఎస్ సి కాలనీ యూత్ కి లైటింగ్ కోసం 5,000, న్యూ సిద్ధార్థ యూత్ కాలనీకి 3,000,



అంబేద్కర్ యూత్ కి 3,000, జై గణేష్ యూత్ కి 3,000, మరియు జల్సా యూత్ కమిటీకి 3,000 విరాళాలను ప్రకటించారు. మొత్తం మీద రఫీ దాదాపు 50,000 విలువైన విరాళాలను అందజేసి, హిందూ ముస్లిం మైత్రిని బలపరచారు. ఈ క్రమంలో రఫీ భాయ్ ని శనివారం నాడు ఫ్రెండ్స్ యూత్ ఉత్సవ కమిటీ మరియు గ్రామ పెద్దలు శాలువాలతో సత్కరించారు. రఫీ మాట్లాడుతూ కులమత భేదాలు లేకుండామానవులంతా ఒక్కటే. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని నినదిస్తూ, ప్రతి ఒక్కరూ గణేష్ ఉత్సవాలను సంతోష వాతావరణంలో జరుపుకోవాలని అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల గ్రామ పెద్దలు మరియు అనిపి రెడ్డి లచ్చి రెడ్డి, నరి, శ్రీను, మహేష్, వినోద్, తేజ, గోపి సాయి, సంతు, నవీన్, నాని, సాయి, శరత్, ఇంతియాజ్, వంశీ, బాబి, రఫీ, జానీ, ప్రసాద్, అంబటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చందేపల్లిలో ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు




**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామంలో గౌడ కులస్తులు అందరూ తమ కుల దైవమైన శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి వారికి అత్యంత భక్తి శ్రద్ధలతో, డప్పు వాయిద్యాలతో బయలుదేరి ఘనంగా బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొనీ స్వామివారి తీర్థ, ప్రసాదలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## ప్రజల సంక్షేమ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి

**-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఆదివారం కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో మట్టి గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

## నూతన పిసిసి అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన బండ్రు శోభరాణి భాస్కర్

**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**



తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడుగా ఎన్నికైనా సందర్భంగా బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ నివాసం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ మహిళా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్.

## గణపతికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు దండు నవీన్

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో దగడ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దగ్గర బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దండు నవీన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రతీ ఏటా పల్లెర్ల గ్రామంలో దగడ్స్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగా వైభావంగా గణపతి ఏర్పాటు చేసి పూజలు ఘనంగా నిర్వహిస్తారు. ఈసారి కూడా ఘనంగా ఏర్పాటు చేశారు. గణపతి ఆశీస్సులతో దీవెనలతో ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం దగడ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

**-ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు**
**-ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ**




**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఈరోజు పర్వతగిరి మండలంలోని ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం ప్రైవేట్ పాఠశాలలను నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రుల దగ్గర నుండి ముక్కుపిండి ఫీజులను వసూలు చేస్తున్న పరిస్థితి కనబడుతున్న విద్యార్థులు ఫీజులు కట్టనిచో విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నటువంటి పరిస్థితి ఉన్నది అదేవిధంగా పర్వతగిరి మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు వానొస్తే వలవల గాలొస్తే గలగల అన్న చందంగా నిబంధనలను అతిక్రమించి రేకుల షెడ్డులలో నడుపుతున్నారు వరుసగా కురుస్తున్న వర్షానికి ఎక్కడికక్కడ నీరు నిలిచిన గోడలు తడిచిన రేకులకు విద్యుత్ షాక్ కొట్టిన అయినా సరే మేము పాఠశాలలు నడుపుతామన్న రీతుగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ కూడా ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్నారు ఫైర్ సేఫ్టీ లేకుండా విద్యార్థులకు సరిపడా బాత్రూంలు లేకుండా ఆట స్థలం లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులు మోసం చేస్తూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలు నడుపుతున్నారు అదేవిధంగా బీఈడీ అర్హత లేనటువంటి ఇంటర్మీడియట్ వాళ్లను ఫ్యాకల్టీగా పెట్టి నడుపుతున్నటువంటి పరిస్థితి ఉన్నది ఇదంతా చూస్తూ కూడా నిమ్మకు నీరెత్తన్నట్టుగా ఎంఈఓ డీఈవోలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు కుమ్మక్కై వారి పైన చర్యలు తీసుకోనటువంటి వైనం ఉన్నది కాబట్టి ఇప్పటికైనా అధికారులు మేల్కొని తక్షణమే ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ గర్ల్స్ కన్వీనర్ శ్రీజ, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, అక్షయ్, అభిషేక్, ఈశ్వర్, హరీష్, కౌశిక్, సిద్ధార్థ అభినయ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా వరద బాధితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని మంత్రులకు వినతి

**-మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వరరావు.**



**తరంగాలు/ఖమ్మం జిల్లా ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 30న కురిసిన అతి భారీ వర్షాలకు తిరుమలాయపాలెం మండలంలో రాకాసి తండా గ్రామం కొట్టుకుపోయినది అలాంటి రాకసి తండను తక్షణమే ఆదుకోవాలని బొగ్గు, మరియు గనుల శాఖ కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ బృందం రాకాసి తండా వచ్చిన మంత్రులకు వినతి పత్రం అందజేశారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ శివారు రాకాసి తండా ఆగస్టు 30 తారీఖున వచ్చిన అకాల వర్షం వల్ల వచ్చిన వరదలకు తండా మొత్తం ఇల్లు మరియు పశు వులు మేకలు గొర్రెలు మరియు ఇళ్ళల్లో ఉన్న ధన,ధాన్యం సర్వస్వం కోల్పోయి కట్టు బట్టలతో నిరాశ్రయులుగా మిగిలినారు వ్యవసాయ భూములు మొత్తం భూమి కొతకు గురై అన్ని రకాల పంటలు కోల్పోయినారు కావున ఈ కింది డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వెంకటేశ్వరరావు వినతి పత్రాన్ని అందజేశారు పంట నష్టపోయిన రైతులకు ఆహార పంటలకు 25000 వాణిద్య పంటలకు ఎకరానికి 50,000 చొప్పున పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి.భూముల వరద తాకిడికి భూమి కోతలకు ఇసుకమేటలకు గురైన భూములను సదును చేసుకొనుటకు ఎకరానికి నాలుగు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి.రాకాసి తండా ప్రజల కోరిక మేరకు పిండిప్రోలు లేదా తిప్పారెడ్డిగూడెం రెవెన్యూ గ్రామాల్లో కుటుంబానికి ఒక్కంటికి రెండు కుంటల ఇళ్ల స్థలం చూపించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఇల్లు చేపట్టాలి.ఆకేరు నదిపై నిర్మించిన సీతారాం ప్రాజెక్టు (నీళ్ల తోటి) తక్షణమే తొలగించాలి.16 2 2016 గత ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారాం ప్రాజెక్టు రోళ్ళపాడు బయ్యారం మీదుగా పైనుండి శ్రీరామసాగర్ (SRSP) కాలువ డిపిఎం 60 కెనాల్ అనుసంధానం మరియు తానంచర్ల కి లింకు కలపాలి పాత డిజైన్ కొనసాగించాలి.పునరావసం కల్పించే వరకు ప్రభుత్వమే బాధ్యత వహించి అన్నీ ఏర్పాట్లు కల్పించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య,సోమనపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శి, జిల్లా నాయకులు రేపాకుల శివలింగం, మళ్లీది నాగేశ్వరరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, మారుతి మల్లయ్య, పోలే పొంగు ఉప్పలయ్య, అశోక్ తదితరులు.

## ఆలేరు ఎస్సై కోమండ్ల రజనీకర్ ను సన్మానించిన మల్లెల శ్రీకాంత్



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**
ఉద్యోగరీత్య బదిలీపై వచ్చిఆలేరు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన కోమండ్ల రజనీకర్ ని మర్యాద పూర్వకంగ కలిసి శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆలేరు మునిస్పల్ 12 వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్ మరియు ఆలేరు మున్సిపల్ 6వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు.

## చెక్ డ్యాం నిండడంతో ఆనందంతో మొక్కులు తీర్చుకున్న అన్నదాతలు



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ - ఆత్మకూరు(ఎం) గ్రామల మధ్యలో ఉన్న బిక్కెరు వాగులో ఇటీవల కురిసిన వర్షాలకు చెక్ డ్యాం నిండడంతో ఆనందంతో గంగమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న స్థానిక ఏటి పరివాహక ప్రాంత రైతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రభుత్వ సహకారంతో త్వరితగతిన చెక్ డ్యాం పనులు పూర్తి చేసి రైతులకు అందించడం భగవంతుని ఆశీస్సులతో వర్షాలు పడడం చెక్ డ్యాం నిండడం మా బోర్లు బావులలో సమృద్ధిగా నీళ్లు రావడం చాలా ఆనందంగా ఉందని అందుకు సంతోషంతో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యకి కృత్జతలు తెలియచేస్తూ చెక్ డ్యాం వద్ద గంగమ్మ తల్లికి మొక్కు చెల్లించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కోరే బీరయ్య లక్ష్మినర్సయ్య, మల్లయ్య, నర్సయ్య, వెంకన్న, కుమార్,మల్లేశం, కృష్ణ, పాండు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎడిఎంఎస్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**పినపాక/తరంగాలు**
మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామ పరిధిలో ఆదివారం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎ డి ఎం ఎస్ ఈవి ద్వచక్ర వాహనాల షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్యాటరీ వాహనాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ కోసం,కాలుష్యాన్ని తగ్గించే విధంగా పెట్రోల్, డీజిల్ వాహనాలను నివారించే చర్యల్లో భాగంగా ఎడిఎంఎస్ ఎలక్ట్రికల్ వెహికల్స్ షో రూమ్ ప్రారంభించడం ఎంతో సంతోష దాయకమన్నారు. అనంతరం షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ ఎడిఎంఎస్ కంపెనీ 2021 వ సంవత్సరంలో కర్ణాటకలోని బెల్గావ్ లో ఏర్పాటుచేసి నాలుగు సంవత్సరాలు పూర్తయి 5వ సంవత్సరంలో కడుగు పెడుతున్న సందర్భంగా మన మణుగూరులో నూతన షో రూమ్ ను పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి షోరూం ప్రారంభించడం సంతోషంగా ఉందని. ఈ షో రూమ్ నందు 18 రకాల రిజిస్టర్డ్ ఆన్ రిజిస్టర్డ్ వాహనాలు అందుబాటులో ఉంటాయి అన్నారు. పెట్రోల్ అవసరం లేకుండా దాదాపుగా ?10 చార్జింగ్ తో 100 కిలోమీటర్లు 120 కిలోమీటర్లు 150 కిలోమీటర్ల ప్రయాణించే వీలుంటుంది, తెలంగాణలో 90 షో రూమ్ లు పాన్ ఇండియా మొత్తం 2200 షో రూమ్ లు 10 మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లతో, దేశం మొత్తం కూడా ఈ వాహానాలు అందుబాటులో ఉంటాయి. 2000 ఎహెచ్ తక్కువ సామర్థ్యం నుండి5000 ఎక్కువ సామర్థ్యం కలిగిన బ్యాటరీలు ఈ వాహణాల్లో వినియోగించబడ్డాయి, ఈ షోరూం నందు సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే విధంగా ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నియోజకవర్గ నాయకులు, శివాజీ, శంకర్, జనార్ధన్ రెడ్డి, మురళి, బాల సుబ్బారెడ్డి, హుస్సేన్, నాగేంద్రబాబు మహేష్, రమేష్, భరత్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల పాలైన పల్లె ప్రకృతి వనం





**-కనిపించిన ప్రత్యేక పాలన**
**-పట్టించుకోని మండల అధికారులు**

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తా కొండూరు గ్రామపంచాయతీ పరిధిలో గల పల్లె ప్రకృతి వనమును తెలంగాణ ప్రభుత్వము అంచనా విలువ 7 లక్షల 54 వేల రూపాయల ఖర్చుతో చక్కని పల్లె పకృతి వనాలు నిర్మిస్తే పల్లె ప్రకృతి వనం పశు వులకు అలుసుగా దొరికింది. ఇక్కడ ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో పశువుల కాపరి చెట్టిపల్లి



సోమయ్య అనే వ్యక్తి ఇష్టానుసారంగా పల్లె ప్రకృతి వనంలో చట్ట విరుద్ధంగా పల్లె పకృతి వనంలోనే గేటుకు వేసిన తాళం పగలగొట్టి ప్రతిరోజు తన సొంత బర్లు, దుడెలను పల్లె ప్రకృతి వనంలోని విలువైన మొక్కలను ఇష్టానుసారంగా పశువులను మేపుతున్నారు. సెక్రటరీ గాని, అధికారులు గానీ అటువైపు వెళ్లి చూసిన దాఖలాలే లేవు, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం కనుక మొక్కుబడిగా తమ పంచాయతీలో కూడా ఉన్నదని తెలుపుటకు మాత్రమే పల్లె ప్రకృతి వనాన్ని నిర్మించారు. కొన్ని చోట్ల పట్టించుకునే నాధుడే లేక పల్లె పకృతి వనం ఎక్కడ ఉందో తెలుసుకోవాల్సిన దుస్థితి గ్రామ ప్రజలకు అధికారులకు వెతుక్కోవాలీసిన గతి పట్టినది. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## దశదినకర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కల్లూరి రామచంద్రారెడ్డి



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి తండ్రి ఎగమాటి సుదర్శన్ రెడ్డి ఇటీవల మరణించిన సందర్భంగా ఆదివారం రోజు దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి.

## మాజీ ఎంపీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి, మాజీ ఎమ్మెల్యే




**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**
మాజీ ఎంపి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి సంస్మరణ కార్యాక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాజామాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పరిశుద్ధ పనులు తక్షణమే చేపట్టాలి

**-సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు**

**తరంగాలు/ ప్రతినిధి,కేసముద్రం/మహబూబాబాద్:**
కేసముద్రం మండల కేంద్రంలోని కేసముద్రం విలేజ్,ఎన్టీఆర్ నగర్లో సందర్శించిన అనంతరం సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్లో గత రెండు సంవత్సరాల క్రితం సైడ్ కాలువ కూలిపోయి అందులో చెట్లు ముళ్ళకంప మొలసి కురిసిన వర్షపు నీరు కాలువ ద్వారా బయటికి పోకుండా ఇండ్లలోకి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ వారికి చెప్పినా కూడా పట్టించుకోలేదని,కాల్వ పై ముళ్ళ చెట్లు ఉండడం వల్ల దోమలు విపరీతంగా ఉన్నాయని అన్నారు. అదేవిధంగా మణికంఠ మిల్లు ప్రక్కన ఉన్నటువంటి సైడ్ కాలువలో మధ్యలో నల్ల పైపులు వేయడం వల్ల గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు నల్ల పైపులకు చెత్తాచెదారం తట్టుకొని నీళ్లు ఇండ్లలోకి వచ్చిన విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులకు,సిబ్బందికి చెప్పి వీడియోలు,ఫోటోలు పంపించిన కూడా







గ్రామపంచాయతీ అధికారులు స్పందించలేదని అన్నారు. ఎన్టీఆర్ నగర్లో నీ మంచినీటి నల్లాల బావిలోకి వర్షాల వల్ల పైనుంచి వచ్చే వరద నీరు అంతా కాలనీ ప్రజలు తాగే బావిలోకి చేరుతుందని చెబితే నామమాత్రంగా బ్లీచింగ్ పౌడర్ నీటిలో చల్లి పోవడం జరిగిందనీ,ఆ నీరు బావిలోకి రాకుండా మార్గం చూపు లేదన్నారు. రాత్రి కురిసిన వర్షానికి కూడా బావిలోకి మురుగునీరు చేరి తాగడానికి వీలు కాకుండా ఉన్నాయని త్రాగటానికి నీరు లేక కాలనీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎన్టీఆర్ నగర్ లోని సమస్యలు పరిష్కరించాలని,లేనియెడల ఎన్టీఆర్ నగర్ ప్రజలంతా గ్రామపంచాయతీ ఆఫీస్ ముట్టడి చేస్తారని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సోమరపు ముత్తమ్మ,పాల్వాయి జయమ్మ పాల్గొన్నారు.

# ఖానాపురం మండలంలోని పాకాల సరస్సు మత్తడి

**తరంగాలు/ ప్రతినిధి, నర్సంపేట వరంగల్**
గత పది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షం పాకాల సరస్సు పూర్తిస్థాయిలో నిండుకుండల మారిపోయినది పది రోజుల నుండి పాకాల మత్తడి పరవళ్ళు తొక్కుతున్నది సరసు రెండు ఫీట్లు ఎత్తు నుండి వరద పోవడంతో పాకాల అందాలు తిలకించడానికి వచ్చే ప్రజలకు ఇలాంటి పకృతి ఎన్నడూ చూడలేదని ఆనందపడ్డారు' పాకాల మత్తడి



ప్రమాదాలు సంభవించకుండా పర్యాటకులు ఎవరు వెళ్లకుండా ఖనాపురం మండలం ఎస్సై' సీఐ రఘుపతి ఆదేశాల మేరకు వారి యొక్క పోలీస్ సిబ్బంది' పాకాల మత్తడి పరవల్ల వద్ద కాపల కస్తున్నారు, మత్తడి విక్షించడానికి వచ్చే ప్రజలు మత్తడిని గమనించగలరు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# వ్యవసాయ అధికారుల పంట నష్ట తీవ్రత నమోదు






**తరంగాలు/ ప్రతినిధి,కేసముద్రం/మహబూబాబాద్:** గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలతో వాగులు మరియు చెరువులు ఉప్పొంగి నష్టపోయిన పంట క్షేత్రాలను మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచారకులు అజ్మీర శ్రీనివాస్ రావు,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తో కలిసి మండలంలోని కల్వల శివారు గాంధీ నగర్ రైతు పత్తి పంట క్షేత్రాన్ని సందర్శించినారు.అదేవిధంగా ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం,ఇనుగుర్తి గ్రామాలలో పలు పంట క్షేత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక వర్షాలతో ఉప్పొంగిన చెరువులు మరియు వాగుల పరివాహ ప్రాంతాలలో కొట్టుకపోయిన వరి పంట మరియు ఇసుక మేటలు, నేలకోతకు గురైన వరి,మరియు పత్తి పంటలు సర్వే చేస్తున్నారాన్నారు.కావున ఆయా గ్రామాల నష్టపోయిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులచే సర్వే చేయించుకోవాలని సూచించారు.పత్తి మరియు మొక్కజొన్న పంటలలో నేటి నిల్వ లేకుండా మురుగునీటి కాలువల ద్వారా వాటిని తొలగించాలని సూచించారు. అదేవిధంగా పత్తి మరియు ఇతర పంటలలో వేరు కుళ్ళు సోకినట్లయితే కాపర్ ఆక్సిక్ మందు ఒక లీటర్ నీటికి 2.5 గ్రాములు కలిపి మొదలు తడిచే విధంగా పోయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు బి.వెంకన్న,బి. మహేందర్ మరియు ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి స్వామి తల్లి నరసమ్మ మరణించగా విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000/-ల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహచారి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడి మృతి బాధాకరం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపిన నకిరేకల్ ముద్దుబిడ్డ మలిదశ ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి ఆదివారం పాముకాటుతో మృతి చెందడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉద్యమకారుడు,మృతుడు లింగారెడ్డి తాను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నల్లగొండ జిల్లా జైలులో 26 రోజులు గడిపిన ఆ జ్ఞాపకాలు మరచిపోలేనివని ఆయన బాధతో ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యమకారులకు న్యాయం జరుగుతున్నదని లోపే మృతి చెందడం ఉద్యమకారులకు తీరనిలోటని ఆయన అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ సొసైటీకి ఇళ్ల స్థలాన్ని పంపిణీ చేశారు.

**-జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు - సీఎం రేవంత్ రెడ్డి**






**తరంగాలు/హైదరాబాద్ ప్రతినిధి:** జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ సొసైటీకి ఇళ్ల స్థలాన్ని పంపిణీ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమం పేరుతో రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరిగింది. సొసైటీకి ఇళ్ల స్థలంతో పాటు విధి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు సీఎం. జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు అన్నారు. నిజమైన జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసే బాధ్యత తమ ప్రభుత్వానిది అని హామీ ఇచ్చారు సీఎం. ప్రెస్ అకాడమీకి 10కోట్ల స్పెషల్ ఫండ్‌ను అందిస్తామన్నరు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులు కూడా భాగస్వామ్యం అయ్యేలా చూస్తామని సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు.

# మృతులకుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**-వ్యాపారవేత్త కొందూరు భాస్కర్ సౌజన్యంతో**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మల్లేపెల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది పల్లెర్ల మారయ్య,పడిగం సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు,వారి ఇరువురి కుటుంబ సబ్యులకు వలిగొండ పట్టణానికి చెందిన వ్యాపార వేత్త కొండూరు భాస్కర్ సౌజన్యంతో ఇరువురి కుటుంబాలకు 5,000/వేల చొప్పున ఆదివారం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాసుల వెంకన్న,పల్లెర్ల సుధాకర్,కొండేరు సాయి,పల్లెర్ల రామచంద్రం పల్లెర్ల లక్ష్మణ్,గొల్ల క్రాంతి కుమార్,పడిగం యాదయ్య, లక్ష్మయ్య,గొల్ల గణేష్, సహదేవ,మధు,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మోటార్ సైకిల్ యాత్రను విజయవంతం చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**




**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నటువంటి బునాదిగాని కాల్వ పనులను పూర్తిచేసి గోదావరి జలాలు అందించాలని సెప్టెంబర్ 10,11 తేదీలలో జరిగే సిపిఎం మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారు.అడ్డగూడుర్ మండల కేంద్రంలో ప్రారంభం అయ్యి బునాదీ గానీ కాల్వ పరివాహక ప్రాంత మండలాల గుండా బయలుదేరి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం ముగుస్తుంది.పార్టీలకు అతీతంగా అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నష్టపోయిన ప్రతి ఎకరాన్ని గుర్తిస్తాం





**తరంగాలు న్యూస్ - నర్సింహులపేట**
నర్సింహుల పేట.... అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతు పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి జి వినయ్ అన్నారు ఆదివారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో పంట నష్టపోయిన పంటలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని నష్టపోయిన పతి పంటను క్షేత్రస్థాయిలో తన సిబ్బందితో పంట నష్టపర వివరాలను సేకరించి నివేదికను జిల్లా అధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, బీసీ సెల్ అధ్యక్షులు గుండగాని వెంకన్న,కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేక శ్రీనివాస్, దడిగల బిచ్చం, బేతమల్ల వెంకన్న, గంగాధరి ఉప్పలయ్య, జోగి రాము, దారెల్లి రమేష్ వదిన మల్లయ్య దుండి లింగయ్య ఉప్పలయ్య యకుబ్ జానీ సురేష్ తదితరులు రైతులు పాల్గొన్నారు

# కూసుమంచి పోలీస్ హెచ్చరిక



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కూసుమంచి మండల ప్రజలకు సోమవారం, మంగళవారం వరకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన ఉన్నందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి పోలీస్ వారు హెచ్చరించారు.వర్షాలు, వరదల సమయంలో ప్రజలందరు అప్రమత్తంఉండాలి,ఏ ఒక్క రు కూడా ఇంటి నుంచి బయటికి రాకుండా జాగ్రత్త వహించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. వరద ముంపు ప్రాంతాల్లో ముందుగానే పునరావస కేంద్రాలకు వెళ్లాలని పోలీసు వారు హెచ్చరించారు.పలు ప్రాంతాల్లో వాగుల్లో దాటడం,చేపలు పట్టడం లాంటి వాటికి వెళ్లకుండా ఈ మూడు రోజులు అందరూ జాగ్రత్త తీసుకోవాలంటున్న అధికారులు ఈ వర్షాభావం లో ఎటువంటి ప్రమాదం జరిగిన ఏమైనా ఆటంకాలు లేదా అవరోదం ఏర్పడిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కూసుమంచి పోలీస్ అధికారులు కోరారు. కూసుమంచి Si 8712659133 కూసుమంచి Ci 8712659132

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1987-88 బ్యాచ్ కు సంబంధించిన10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని దోనూర్ ప్రతాప్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి,విద్య బుద్ధులు నేర్పిన గురువులు పరంకుశం కృష్ణస్వామి బల్లెపు సత్తయ్యలకు శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు.అనంతరం గ్రూప్ ఫోటోలు దిగి,సామూహిక భోజనాలు చేశారు.36 సంవత్సరాల తర్వాత కలిసి చదివిన మిత్రులంతా ఒకచోట కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.యోగ క్షేమాలను ఒకరినొకరు అడిగితెలుసుకున్నారుఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు.ఈ కార్యక్రమంలో మోర జంగారెడ్డి గోద అచ్చయ్య గౌడ్ కాసుల మధుసూదన్ జూకంటి వెంకటేష్ నల్లబోలు ధర్మారెడ్డి పబ్బు సత్యనారాయణ దుర్గాప్రసాద్ అమర్ మమత స్వరూప ఇందిరా శోభారాణి రజియా తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు పొంచి ఉన్న ముంపు ముప్పు

**-మున్నేరు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-అధికారులూ కూడా అప్రమత్తంగా ఉండాలి**

**-రెవెన్యూ మంత్రి పొంగులేటి**



**తరంగాలు/ఖమ్మంజిల్లా బ్యూరో ఖమ్మం :** వరుణుడు మరోమారు తన ప్రతాపాన్ని చూపించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో మున్నేరు పరివాహక ప్రాంతవాసులు అందరూ ముందస్తు జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. శనివారం సాయంత్రం నుంచి మళ్ళీ ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్ల తో మాట్లాడి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం మున్నేరు తో పాటు ఇతర ప్రాంతాల ముంపు బాధితులను పరిస్థితిని అంచనా వేసి పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఆయా నియోజకవర్గ,మండలాల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. ఆహార పానీయాలకు కూడా ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. రోడ్ల పై వాహనాల రాక పోకల పైనా శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

## ఖమ్మంలో"శ్రీరామ కళా నామ శతకం"పుస్తకావిష్కరణ

**-డాక్టర్ గజల్ శ్రీనివాస్ చేత పుస్తకావిష్కరణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఆదివారం నగరంలోని స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో నామ రామారావు రచించిన శ్రీ రామ కళా నామ శతకం అనే పుస్తకం వెంకట రాణా ప్రతాప్ సభా అధ్యక్షతన డాక్టర్ గజల్ శ్రీనివాస్ చే ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్ కొన్ని గజల్స్ పాడి వినిపించారు.అనేకానేకమైన స్వీయ అనుభవాలతో జీవితాన్ని కాచి వడబోసి కష్టనష్టాలను దగ్గర నుంచి చవిచూసి విచరితమైన హృదయంతో ఏదో చెప్పాలనే తపనతో అక్షరాన్ని ఆశ్రయించి ఏదో ఒకలా కాకుండా వేమన మార్గంలో ఆటవెలది చందస్సులో తన అనుభవాన్ని లోకానికి వెల్లడి చేయాలనుకుని భక్తి జ్ఞాన వైరాగ్య దృక్పథంతో సందేశాత్మకంగా రచించబడిన ఈ శ్రీరామ కళా నామ శతకము మరియు తమ షష్టిపూర్తి సందర్భంగా ఈ మహెూత్సవం చేయుట జరిగినది. ఈ పుస్తకాన్ని ప్రేమతో తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు లక్ష్మయ్య నరసమ్మలకు అంకితం ఇచ్చాడు. ఈ కార్యక్రమం కోటగిరి వెంకట నరసయ్య వెంకట రాణా ప్రతాప్ కవులు రచయితలు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు మధ్య అంగరంగ వైభవంగా జరిగినది.

## రాజమణి కుటుంబానికి మాలోత్ కవిత పరామర్శ



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం/మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల అర్పణపల్లి గ్రామానికి చెందిన కేంచ మోగిలి భార్య కేంచ రాజమణి ఆదివారం రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివదేహన్ని మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ జానీ, మోడం రాజు,గంధసిరి సోమన్న,బబ్బురు ఉప్పలయ్య,ఈర యాదమ్మ,కేంచ కట్టయ్య సైదులు,వెంకటమల్లు సింగని యాకన్నా,నరేష్,భరత్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు.

# ఇది ప్రజల ప్రభుత్వం,వరద బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనుకాడం





**-వరద ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-డిప్యూటీ సీఎం బట్టి**

**-దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలు,చెరువుల పునర్నిర్మాణానికి అంచనాలు రూపొందించాలనీ ఆదేశాలు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** వరదల కారణంగా ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లా మొత్తం అతలాకుతలం ఆవుతుంది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగారు. అడుగడుగునా బాధితులకు భరోసా కల్పిస్తూ.. అధికారులకు ఆదేశాలు ఇస్తూ ముందుకు వెళ్లారు. గండ్లు పడ్డ రహదారి గోడ పైనుంచి ముందుకు వెళుతూ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. శనివారం రాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా కేంద్రంలో నేరు ప్రభావిత ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆహారం వైద్యం మంచినీళ్లు అందుతున్న తీరుపై ఆరా తీశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తుందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బొక్కల గడ్డ పునరావాస కేంద్రం, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మరో మన రాష్ట్ర కేంద్రాల్లో డిప్యూటీ సీఎం ఏర్పాట్లను పరిశీలించారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఖమ్మం అర్బన్ మండలం, దోమసాలాపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. మున్నేరు కాల్వకు క్రమక్రమంగా వరద పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, చుట్టుపక్కల ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను ఆదేశించారు. వారి వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో విస్తృత పర్యటన భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి వరద బాధితులకు భరోసా ఇచ్చారు.. దెబ్బతిన్న ప్రాంతాల్లో సాహసోపేతంగా పర్యటించారు. దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలు,చెరువుల పునర్నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతి చెందిన రెండు బాధ్యత కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఆదివారం ఉదయాన్నే ముదిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.. తదుపరి చిరుమర్రి గ్రామంలో వరద నష్టం ప్రాంతాల్లో పరిశీలించారు. ముదిగొండ మండలం కమలాపురంలో నీట మునిగిన జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఆరడుగుల మేర మట్టితో నింపాలని, చదువులో దెబ్బతిన్న కాలువను పునర్ నిర్మించాలని ఆదేశించారు. అయ్యవారిపల్లె, వల్లభి గ్రామాల్లో తెగిన చెరువు కట్టలు నీట మునిగిన పంట పొలాలను తెగిపోయిన రోడ్డును పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు అంచనాలు రూపొందించాలని, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గట్టు బంధం చెరువు ప్రవాహం వల్ల మతికేపల్లి తిరుమలాపురం రహదారి మీద భారీగా గండ్లు ఏర్పడ్డాయి రోడ్డు ఎక్కడికక్కడికి కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. వాగుల నుంచి వంకల నుంచి ఉద్ధతంగా ప్రవహిస్తున్న నేటితో చెరువులు ఎక్కడికి అక్కడికి కట్టలు తెగతున్నాయి. తుమ్మలమ్మ చెరువు, మూడు నేరేడు చెరువులు, చిన్నగోపతి, లచ్చగూడెం, నల్ల చెరువులకు వరద పోటెత్తడంతో మ తికేపల్లి గచ్చిబండ్గం వద్ద ఆ నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. ఒకవైపు భారీ వర్షం కురుస్తున్న పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్న వీటన్నింటినీ తోసి రాజని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయా ప్రాంతాలను నేరుగా వెళ్లి పరిశీలన చేశారు. వరద ఉధృతికి జరిగిన మొత్తం నష్టాన్ని వెంటనే అంచనాలు వేసి నివేదికల సిద్ధం చేసి పంపాలని ఉన్నతాధికారులను ఉప ముఖ్యమంత్రి మట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. మకేపల్లి గ్రామంలో గురైన ఇండ్లను కూడా ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిశీలించారు. మధిర మండలం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం భవన మరమ్మతులు, వైద్య సామాగ్రి, డాక్టర్ల నియామకానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధుర మండలం చిలుకూరు పరిధిలో వైరా, కట్టలేరు కలిసి ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్డుపై రెండు అడుగుల ఎత్తులో నీళ్లు ప్రవహిస్తున్న ముఖ్యమంత్రి రోడ్లపై నడుచుకుంటూ పరిశీలించారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయి కన్నుమూసిన మధుర నియోజకవర్గంలోని దెందుకూరు గ్రామవాసి నన్నెబోయిన పద్మావతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పక్షాన ఐదు లక్షల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం అందజేశారు. ఇదే తరహాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయి మృతి చెందిన ఎర్రుపాలెం మండలం భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబానికి 5 లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో 10 లక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :** వరద బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ కు కురుమ సంఘం ఆధ్వర్యంలో 10 లక్షలు విరాళం. ఆకాల వర్షాల వల్ల తెలంగాణలో వరదలతో సర్వస్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన కురుమ సంఘం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి తెలంగాణ కురుమ సంఘం తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు ఎగ్గె మల్లేశం , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పది లక్షల రూపాయలు చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పల్లెర్లలో ఇరువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన తాజామాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా





**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో వస్తుపుల బిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఆయన కుటుంబాన్ని మాజీ జడ్పిటిసి కో డిత్యాలా నరేందర్ గుప్తా పరామర్శించాడు. నరేందర్ గుప్తా మాట్లాడుతూ వస్తుపుల బిక్షమయ్య కుటుంబానికి నేను మన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది. ప్రభుత్వం నుండి ఏ పథకాలు వచ్చినా మీ ఇంటికి చేరేటట్టు చూసుకుంటాము అని మాట్లాడారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన సోలిపురం నర్సిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్తుపుల సైదులు వస్తువుల ఎల్లయ్య మేడి చంద్రయ్య సంఘపాకా నరసింహ వస్తువుల అంజయ్య మరియమ్మ శివమ్మ లింగమ్మ సుగుణ వస్తుపుల మల్లేష్ సంఘపాక సతీష్ వస్తుపుల ఎల్లయ్య, సోలిపురం సిద్దారెడ్డి, కృష్ణా రెడ్డి, మేడి చంద్రయ్య, లక్ష్మమ్మ, సిద్ధమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎస్ ఆర్ అండ్ బిజీయన్ఆర్ ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం

**కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మె ళనంలో వక్తలు ఉద్ఘాటన**
**ఘనంగా గెంటేల నారాయణరావు వర్థంతి**
**రెండు విలక్షణ పుస్తకాలు ఆవిష్కరణ**
**హోరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఎస్ ఆర్ అండ్ బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం నిర్వహించినట్లు సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు ఉద్ఘాటించారు. ఆదివారం ఉదయం ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైన అపూర్వ సమ్మేళనంలో పెద్దసంఖ్యలో కళాశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తొలుత సయ్యద్ ఇబ్రహీం ఆద్వర్యంలో కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు 65 వ వర్ధంతిని ఆయన విగ్రహానికి పూర్వ విద్యార్థులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమావేశంకు ముందు మరణించిన కళాశాల ప్రిన్సిపాల్ లు అధ్యాపకులు సిబ్బంది పూర్వ విద్యార్థులకు నివాళులు అర్పిస్తూ యస్ మణిభూషణ చారి తీర్మానం ప్రవేశపెట్టగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. అనంతరం ఈ కార్యక్రమంకు అద్యక్షత వహించిన కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అద్యక్షులు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందించడానికి పూర్వ విద్యార్థి సంఘం గత ఏడాది గా కృషి చేసిందన్నారు. మానవీయవిలువలు పెంపొందించడమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆటంకాలు ఎదురైనా సమావేశంకు హాజరైన పూర్వ విద్యార్థులను ఆయన ప్రశంశించారు. సమావేశంలో అతిథిగా పాల్గొన్న డిల్లీ ఇగ్నో్ప్రొపెసర్ యం యస్ సీనం రాజు మాట్లాడుతూ యస్ఆర్ అండ్ బిజీయన్ఆర్ కళాశాల గొప్ప చరిత్ర సంస్కృతిని సృష్టించిందని అన్నారు. కళాశాల అబివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని కోరారు. సంఘం ప్రదాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 13 రకాల పిజీ కోర్సులు కళాశాలలలో ఉన్నా అద్యాపకులున్నా ఒక్క తరగతిగది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకోర్టు ఐటి హబ్ తరలించే పక్షంలో ఆ భవనాలు కళాశాలకు కేటాయించాలని కోరారు. కళాశాల పూర్వ విద్యార్థి సంఘం కళాశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారం దిశగా ఆలోచిస్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకరరావు మాట్లాడుతూ కళాశాల ప్రగతిశీల వారసత్వంను అందించిందని కొనియాడారు. భరత్ విద్యాసంస్థలు అధిపతి శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కళాశాల అందించిన మానవీయ విలువలు కొనియాడారు. అనంతరం సభలో అఖండ జ్ఞానజ్యోతి గెంటేల నారాయణరావు "చదువులమ్మ ఒడిలో జ్ఞాపకాలం! పుస్తకాలను వేదికపై ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంను నాళ్ళ బానూచందర్ గోపి శెట్టి వెంకటేశ్వరరావులు నిర్వహించారు. రెండు పుస్తకాలు కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి నాయకుడు ప్రముఖ యాంకర్ పూజారి గణాశంకర్ రూపొందించిన డాక్యుమెంటరీని అతిధులు ప్రారంబించారు.కట్టెకోల చిన నరసయ్య కళాశాలలోని జ్ఞాపకాలను వివరిస్తూ కళాశాల ఇచ్చిన స్ఫూర్తితో సామాజిక స్పృహ కలిగిన మంచి జీవితాన్ని గడిపేందుకు దోహదపడిందని అన్నారు. కళాశాల జ్ఞాపకాలపై కలలు పంచిన జీవితం శీర్షికన తను రచించిన కవితను ఆలపించారు.అపూర్వ సమ్మేళనంకు పెద్దసంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు తమ మిత్రులతో జ్ఞాపకాలు పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు అయిన మల్లం రమేష్ మాట్లాడే బొమ్మ విన్యాసాలు ప్రదర్శించారు. యం.పుల్లయ్య కాల్వ కట్ట జాన్ గోవింద్, రచయిత దీకొండ చంద్రకళ రిటైర్ న్యాయమూర్తి మాదార్ బిచ్చల తిరుమల రావు కళాశాల పూర్వ విద్యార్థులు రిటైర్డ్ ఎంపీడీవో ఎండి నవాబ్ పాషా, వసతి వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కళాశాలలో చదివిన జర్నలిస్టులు షేక్ సయ్యద్ ఖాసీం(అక్షిత పత్రిక ) సంతోష్ చక్రవర్తి( క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు( అక్షర విజేత) అప్పారావు( తరంగాలు) తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల మూలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్సై రాజ్ కుమార్**




**పినపాక/తరంగాలు**
పినపాక మండలంలోని అన్నీ గ్రామాల ప్రజలు రాబోయే రెండు రోజులు భారీ వర్షల సూచన నేపథ్యంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజకుమార్ అన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు. వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని ఆయన అన్నారు. పినపాక మండలంలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ పనులకు, పశువులు కాయడానికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగు, నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున, లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేసారు.

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



**తరంగాలు/కేసముద్రం,ప్రతినిధి,**
కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో ఆదివారం దొంతు వెంకన్న అనే గీత కార్మికుడు తాడి చెట్టు ఎక్కే క్రమంలో మోకుజారి క్రింద పడిపోవడం జరిగింది తలకు మరియు ముక్కుపై మరియు దౌడకు బలంగా తాగడం వలన దంతాలు విరిగిపోవడం జరిగిందని వెంటనే అంబులెన్స్ లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ప్రమాద విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక జిల్లా అధ్యక్షులు ఎమగాని వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మోడం వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు ఓరుగంటి వెంకన్న, గండి శ్రీనివాస్, చిరగాని నారాయణ చిరగాని రాజేష్ తదితరులు ఉన్నారు.

## క్రిమిసంహారకమందు తాగి చికిత్స పొందుతూ మృతి..



**తరంగాలు /ప్రతినిధి కేసముద్రం,**
కేసముద్రం మండలంలోని ఇంటికన్నె గ్రామ శివారు ముత్యాలమ్మ తండాకు చెందిన భూక్య శ్రీను (37) అనే రైతు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.ఆదివారం ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. ముత్యాలమ్మ తండకు చెందిన మృతుడు శ్రీను నిత్యం మద్యం సేవిస్తుంటాడని,మద్యం మత్తులో ఉన్న శ్రీను శనివారం క్రిమిసంహారక మందు త్రాగగా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

# అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే ఉంటాం

**-మేము చేసింది చెప్పుకోలేకపోయాం...**
**-కాంగ్రెస్ వాళ్ళు చేయంది కుడా చెప్పుకుంటున్నారు....**
**-మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
మేము చేసింది చెప్పుకోలేకపోయాం,కాంగ్రెస్ వాళ్ళు చేయంది కుడా చెప్పుకుంటున్నారు అని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.బాలసముద్రం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేస్తున్న ప్రారంభోత్సవాలు,ఉద్యోగ నియామకాలు అన్నీ కెసిఆర్ ఇచ్చినవే... ఫోటోలకు ఫోజులు మాత్రం కాంగ్రెస్ ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు ఇస్తున్నారు.అవగాహన లేని కాళోజీ గురించి తెలవని కాళోజీ మిత్ర మండలి తో సంబంధం లేని అడ్డి మారి గుడ్డి దెబ్బలో గెలిచిన ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే ఏమేమో మాట్లాడుతున్నాడు.కాళోజీ కళాక్షేత్రం బీజం నాటింది బీఆర్ఎస్ పార్టీ నే... నాడు కాళోజీ మిత్ర మండలి నవీన్,విద్యార్థి అశోక్,రామ శాస్త్రి లాంటి కవులు కాళోజి స్మారక కేంద్రం కావాలని అడిగారు.ఆనాడు కెప్టెన్ లక్ష్మి కాంతారావు స్కూల్ ఆడిటోరియంలో కాళోజీ జయంతి ఉత్సవాలు చేస్తుంటే...అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కి వరంగల్ డీ ఐ జీ బిల్డింగ్ ఎదురుగా గల 300 గజాల ప్రభుత్వ స్థలం ఇవ్వాలని కోరాము.. నేను వారితో కలిసి నాటి మున్సిపల్ కమిషనర్,కలెక్టర్,మంత్రి,ముఖ్యమంత్రి లను కాళ్ళ చెప్పులు అరిగేలా తిరిగాం నాడు పాలకులను కోరాము చూద్దాం, చేద్దాం అన్నారే తప్ప స్థలం ఇవ్వలేదు.ఈ విషయంలో నాడు 2012లో కెసిఆర్ ని కలవడం జరిగింది.తెలంగాణా ఏర్పడగానే రవీంద్ర భారతిని తలదన్నేల 300 గజాల్లో కాదు 3000 గజాల్లో కాళోజీ కళాక్షేత్రం నిర్మిద్దాం అని కెసిఆర్ అన్నారు.అన్నట్టుగానే కాళోజీ కళాక్షేత్రం పెద్ద స్థాయిలో, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించడం జరిగింది.కాలోజీ కళాక్షేత్రం నిర్మాణంలో కాళోజి ఫౌండేషన్ సభ్యుల సలహాలు, కవులు,కళాకారుల సూచనలు తీసుకోవడం జరిగింది.నిర్మాణం పూర్తి చేయడంలో కొంత ఆలస్యం జరిగినా... 90% పనులు బీఆర్ఎస్ హయంలోనే పూర్తి చేయడం జరిగిందని అన్నారు.నిర్మాణ బాధ్యతలు సంస్థలు మారడం వల్ల, కరోనా వల్ల,ఎలక్షన్ కోడ్ వల్ల నిర్మాణం ఆలస్యమైన మాట వాస్తవం అని అన్నారు.మిత్రుడు నాయిని రాజేందర్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ చర్యలను ఓపికతో సహనంతో భరిస్తున్నామని అన్నారు.ఉద్యమ సమయంలో ఎన్నో కేసులు, అరెస్టులకు భయపడలేదని అన్నారు.అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటామని అన్నారు.ప్రజల తరపున కొట్లాడుతాం ప్రశ్నిస్తామని తెలిపారు.కాళోజీ కళాక్షేత్రాన్ని కవులకు కళాకారులకు అందుబాటులో ఉంచాలని,వారికి ప్రత్యేక గదులను కేటాయించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పోలీసులను అడ్డుపెట్టుకొని నడుపుతోందని విమర్శించారు.కాంగ్రెస్ పాలన ఎలా సాగుతోంది అంటే నేను వేసిన శిలాఫలకాలని పగలగొట్టి కొత్త శిలాఫలకాలు వేస్తూ... ఫోటోలకు ఫోజులు కొడుతూ ఫోటోలు దిగుతున్నారన్నారు.పశ్చిమ నియోజకవర్గం సరిహద్దులు కూడా ప్రస్తుత ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి తెలియదన్నారు.అవగాహన లేకపోతే అవగాహన తెచ్చుకొని మాట్లాడమని రాజేందర్ రెడ్డిని కోరారు.మాజీ కుడా చైర్మన్ యాదవ రెడ్డి ని పట్టుకొని ఎమ్మెల్యే తొర్రి... మొర్రి అని వ్యంగంగా మాట్లాడుతున్నాడు అలా మాట్లాడడం సబబు కాదు..మేము కూడా మాట్లాడాల్సి వస్తదనీ,కాలోజీ కళా క్షేత్రం పనులను పనుల పురోగతిని వివరించారు.2009 లో ఇదే కాంగ్రెస్ అధికారంలో ఉందని,కానీ కాళోజీ కళాక్షేత్రానికి గజం జాగా కూడా కేటాయించలేదని విమర్శించారు.కాళోజీకి సముచిక స్థానం కల్పించి హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.కాళోజి కళాక్షేత్రం ప్రారంభం విషయంలో ఇప్పటివరకు కాళోజీ మిత్ర మండలి సభ్యులను ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు

**సతీష్ బాబు మాట్లాడుతూ...**
వరంగల్ పబ్లిక్ స్కూల్ లో ఆనాడు కాళోజీ జయంతి ఉత్సవాలు చేసి 300 గజాల స్థలం ఇవ్వమని నాటి ప్రభుత్వం ని కోరాము....కానీ ఇవ్వలేదు,నేటి కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం.. కరోనా వల్ల కొంత ఆలస్యం అయ్యింది...ప్రస్తుత ప్రభుత్వం ఇక్కడి స్థానిక నాయకులు రాజకీయాలు చేయకుండా కవులను,కళాకారులను గుర్తించాలి.నయీమ్ నగర్ బ్రిడ్జి ని కాళోజి కళాక్షేత్రం ని వెంటనే ప్రారంభించాలాన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,మాజీ కుడా చైర్మన్ యాదవ రెడ్డి,రాష్ట్ర రైతు రుణ విమోచన సమితి మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు,పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్,నాయకులు నాయిమోద్దీన్,రమేష్,సంపత్ రెడ్డి,రవీందర్ రావు,శరత్,వీరు, రాజ్ గోపాల్,మహేష్,రఘు తదితరులు పాల్గొన్నారు

## అధికారులపై బెదిరింపులకు

# పాల్పడితే సహించేది లేదు

**-నిరసన వ్యక్తం చేసిన జానంపేట అంబేద్కర్ అసోసియేషన్**



**పినపాక/తరంగాలు**

బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని జానంపేట అంబేద్కర్ అసోసియేషన్ ఆదివారం తెలియజేశారు. పినపాక మండల పరిధిలో ఎంపీఓ వెంకటేశ్వరరావుని చంపుతామని, కొందరు వ్యక్తులు బెదిరించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని తెలిపారు. ఎంపీఓ వెంకటేశ్వరరావుపై హత్యాయత్నంను జానంపేట అంబేద్కర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించిందని తెలిపారు. ఎంపీఓను సుఫారీ ఇచ్చి, హత్య చేస్తామని బెదిరించిన వ్యక్తులపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జానంపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజా సేవ చేసే నిజాయితీగల అధికారులను ఇంకెవరూ బెదిరించకుండా కఠినంగా శిక్షించాలని తెలిపారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా శ్రీనివాస్.ఎలికట్టె నియామకం

**తరంగాలు:- ప్రతినిధి నర్సంపేట**



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పల్రావుపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్.ఎలికట్టె "నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ"(NHRC) వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి.సునిల్ కుమార్ నియామక పత్రాన్ని అంద చేసారు. సమావేశంలో భాగంగా జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్ మాట్లాడుతూ,గత 15 ఏళ్లుగా విద్యారంగం లో పని చేస్తూ, విద్యా వేత్తగా,తనదైన శైలిలో సమకాలీన అంశాలపై పోరాటం చేస్తూ,అవినీతి జరిగిన సందర్భాల్లో ప్రశ్నించే వ్యక్తి శ్రీనివాస్ అని అన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రతి పౌరుడికి న్యాయంగా దక్కాల్సిన హక్కులపై,సమాజంలో జరిగే అవినీతి,అక్రమాలు,హింసపై బాధ్యతగా పోరాటం చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో భాద్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ ,జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కుటుంబలకు

# బియ్యం,ఆర్థిక సహాయం

**-బయ్యా జ్ఞానేందర్ సహాకారం తో అందజేత....**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన ముద్దెపాక కిష్టయ్య సతీమని పుష్ప అనారోగ్యం తో బాధపడుతుండగా వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం తో పాటు బుగ్గ యాదగిరి ఇటీవల మృతి చెందారు . వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందిచడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఆలేరు టౌన్ అధ్యక్షులు ఎంఎ ఎజాజ్ చేతుల మీదిగా అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాసా రమేష్ ,ఉపా అధ్యక్షులు గ్యార సురేష్, సెక్రటరీ శేఖర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భీమగాని సాయిరాం, సిహెచ్ శ్రీనివాస్, శ్రీశైలం, లక్షణ్, నర్సయ్య, మల్లేష్, వెంకటేష్ ,రమ, మల్లేష్, జావీద్, సిద్దులు, మల్లేష్, శివ ,నాగరాజు, ప్రవీణ్, మహేష్, కర్ణాకర్, వరప్రసాద్, రమేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గతపాలకుల పాలనలో పిల్లలర్లకు

# పరిమితమైన కాళోజి కళాక్షేత్ర నిర్మాణం

**-మహానటుడు మాజీ,కళాకారులను మోసం చేసిన గత పాలకులు...**

**-9ఏళ్లుగా నిలిచిపోయిన కళాక్షేత్రం 9నెలల్లోనే వైభవం తెచ్చిన ఘనత కాంగ్రెస్ దే...**

**-గత ప్రభుత్వ హయాంలో పేపర్లకే పరిమితమై,అమలుకు నోచుకోని పనులు...**

**-ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నివిధాలా అభివృద్ధి మా ప్రభుత్వ హయాంలో...**

**-త్వరగతిన 45కోట్ల నిధులు కేటాయించి పనులను వేగవంతం చేసినం...**

**-భారీ వర్షాల నేపథ్యం, కేంద్ర ఆర్థిక శాఖ అధికారుల రాష్ట్ర పర్యటన నేపథ్యం లో ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన వాయిదా...**

**-మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

కమిషన్ల కోసం అభివృద్ధికి ఆటంకంగా నిలిచి, కబ్జాలు చేస్తూ మహానగరాన్ని భ్రష్టు పట్టించి అన్ని తానై చేసి నేడు చిలకపలుకులు పలికే మాజీ ఎమ్మెల్యేకీ మహానటుడు అవార్డు ఇవ్వాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ...కాళోజీ కళాక్షేత్రం గత పాలకుల చేతుల్లో కమిషన్ల కక్కుర్తి కోసం జాప్యం చేసి తొమ్మిది ఏళ్లు గడిపారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8 నెలలలోపు ప్రారంభానికి సిద్ధం చేశామని అన్నారు.85 కోట్ల నిధులు కేటాయిస్తూ గత ప్రభుత్వం చెప్పినప్పటికీ కేవలం 10 కోట్ల నిధులు అందించి పనుల నిర్మాణానికి జాప్యంగా నిలిచారు. నిర్మాణంలో దీన స్థితిలో ఉన్న కాళోజి కళాక్షేత్రానికి నేడు పునర్ వైభవం తీసుకువచ్చామంటే ఇది కేవలం మా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రుల యొక్క సహకారంతోనేనని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలలు పార్లమెంటు ఎన్నికల్లో గడిచిపోయినప్పటికీ మిగిలిన సమయంలోనే యుద్ధ ప్రాతిపదికన పనులను వేగవంతం చేశామని రోజువారీగా 380 మంది కూలీలు నిత్యం పనులలో పాల్గొన్నారు.నిర్మాణ పర్యవేక్షణ పట్ల రాష్ట్ర మంత్రివర్యులు,నగర మేయర్,కూడా చైర్మన్,జిల్లా కలెక్టర్,కమిషనర్ మేమందరం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశామని పేర్కొన్నారు.నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం పట్ల పక్క నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు కనబడుతుంది.పదేళ్ల మీ ప్రభుత్వ హయాంలో రోజూ నయీమ్ నగర్ బ్రిడ్జి మీదనుంచి వెళ్లినప్పుడు ఏ రోజైనా ఇది నిర్మాణం చేపట్టాలని కనిపించలేదా, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం కవులను కళాకారులను గౌరవించుకోవాలని కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులను వేగవంతం చేశామని అన్నారు.అభివృద్ధికి ఏ రోజు నేను ఆటంకం కాదని గత ప్రభుత్వ హయాంలో కేవలం పేపర్లకే పరిమితం చేసిన బ్రిడ్జ్ పనులను నేను శాసనసభ్యుడిగా గెలిచిన వెంటనే ముఖ్యమంత్రి దగ్గర ప్రత్యేక శ్రద్ధతో నిధులను కేటాయించుకొని,పనులకు టెండర్లు పిలిచి నిర్ణీత సమయంలో ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అన్నారు.10 ఏళ్లుగా మీరు చేసిన అభివృద్ధి ఎంత గడిచిన తొమ్మిది నెలల్లో నేను చేసిన అభివృద్ధి ఎంత అని నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. మేధావిగా ఉద్యమకారుడుగా ప్రతి చోట పేరు చెప్పుకుంటూ కాళోజి నిర్మాణ నిధులకు నీ కమిషన్ కక్కుర్తి బయటడింది.హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు,అన్ని శాఖల అధికారుల నేతృత్వంలో సమీక్షా చేసి,కాళోజి కళక్షేత్ర నిర్మాణం పై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయడం జరిగింది అని గుర్తుచేశారు.మాజీ ఎమ్మెల్యే కి మహానటకిరీటి అవార్డు ప్రధానం చేయాలనీ ముఖ్యమంత్రి ని ప్రత్యేకంగా కోరుతానని ఏద్దేవా చేశారు.మీ నాయకుడు కేటీఆర్ కాళోజి ప్రారంబానికి వచ్చి పనులు ఏమి జరగలేదని వెనుతిరిగిన సంఘటన గుర్తుకు లేదా కవులను, కళాకారులను,ఉద్యమకారులను మోసం చేస్తూ,ఏళ్ళు పబ్బం గడిపిన నీచ చరిత్ర నీది,గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజల మధ్యే ఉంటూ,ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావిస్తు వెళ్తున్న తీరు నాది అని అన్నారు.గతంలో మీ నాయకుడిని(ముఖ్యమంత్రి )కలవాలంటే ఎమ్మెల్యే లు సైతం ఏన్నో అవస్థలు,అవమానాలు ఎదుర్కొన్నారు,నేడు ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రతి సామాన్యుడికి మా ముఖ్యమంత్రి అందుబాటులో ఉంటున్నారు.ప్రజల సమస్యలను వింటున్నారు.శిలఫలకాల కోసం ఆరాటం లేదు,ప్రజల అభివృద్దే పెద్ద పేరు అని అభివర్ణించారు.కేవలం మీ అసమర్థ పనితనం బయటపడుతుందని అక్కసుతో ఈ రోజు మీడియా ముఖంగా జారుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి పర్యటన భారీ వర్షాల నేపథ్యంలో,కేంద్ర ఆర్థిక శాఖ అధికారుల పర్యటన నేపథ్యంలో వాయిదా వేయడం జరిగిందని, త్వరలో ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.ఈ సమవేశంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,డివిజన్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీనుండి బిజెపిలోకి చేరిక



**తరంగాలు/నర్సంపేటఆర్సీ:**


నర్సంపేట మండల అధ్యక్షులు నాయిని అశోక్ అధ్యక్షతన సూరిపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి , పిఎసిఎస్ డైరెక్టర్ శల్వది యశోద ,బిఆర్ఎస్ నాయకులు శల్వాది ఎల్లయ్య , పార్టీ సీనియర్ నాయకులు శల్వాది కొమురయ్య,పార్టీ యూత్ నాయకులు పబ్బతి ప్రవీణ్, మంజుల ఉపస్వామి, పిట్టల సురేష్ ,సొల్లేటి వెంకన్న ,గొలుసుల నరసయ్య,కోలా మహేష్ ,గోవింద్ కట్టయ్య,ఎన్నం నిఖిల్,విజయ్ కుమార్, యశ్వంత్, తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగం సాగర్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్ , కనపర్తి సతీష్ రావు ,పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు లక్ష్మీ నారాయణ ,మోహన్ రెడ్డి, శ్రీరంగం శ్రీనివాస్, దామరచర్ల రామారావు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు

## పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్

**-శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నూతన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.వీరితోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్,యాదగిరిగుట్ట పట్టణ, ఆలేరు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ఆలేరు ఆఖిలపక్ష సాధన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో జర్నలిస్ట్ డే సందర్భంగా ఆలేరు అఖిలపక్ష సాధన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు కుర్షిద్ పాషా,అరె భానుప్రసాద్, ఎర్ర జూన్సన్, గుండు మహేందర్, మాధవ రెడ్డి, యేలగల కుమార స్వామి,కుళ్ళ సిద్దులు, సీస సాయిరాం, గుండు మధుసూదన్, కొంతం సిద్దార్థ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# మట్టి వినాయకుల ను పూజిద్దాం
# పర్యావరణం ను పరిరక్షిద్దాం


**శేరిలింగంపల్లి తరంగాలు**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ కాలనీ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు. అని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియజేసారు. పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు.



అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలపెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకవిగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు. అని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియజేసారు. పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ గారు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయి నేనీ చంద్రకాంత్ రావు, రామకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజ అన్నప్రసాదంలో పాల్గొన్న నియోజవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి తరంగాలు**

మాదాపూర్ డివిజన్ అలేఖ్య హెూమ్స్ వారి ఆధ్వర్యంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగాల రాధాకృష్ణ యాదవ్ ఆహ్వానకు మేరకు ఏర్పాటుచేసిన ఆ గణనాథుని పూజ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదము స్వీకరించి విఘ్నేశ్వరుడి ఆశీర్వాదాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది.

## నేడు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ జిల్లా తరంగాలు**

నేడు సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు

## శభాష్ పోలీస్...

**మృతదేహాన్ని పైకి తీసుకవచ్చిన దుగ్గొండి ఎస్.ఐ**



**తరంగాలు /నర్సంపేట ప్రతినిధి:**

వరదనీటిలో పడి మరణించిన వృద్దురాలి మృతదేహాన్ని బయటికి తీసిన దుగ్గొండి ఎస్. ఐ వెంకటేశ్వర్లు, హెూమ్ గార్డ్ వివరాల్లోకి వెళితే బిక్షాటన చేసుకొని జీవించే మందపెల్లి గ్రామానికి చెందిన సమ్మక్క (75), ఇటీవల కురిసిన భారీ వర్షాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల్లో దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలోని రైస్ మిల్లు వద్ద వున్న కల్వర్టు మీదుగా నడుస్తూ జారీ కల్వర్టు నీటిలో పడి మృతి చెందింది. మరుసటి రోజు గిర్నిబావి గ్రామ పరిసర పంట పొలాల్లో వృద్ధురాలి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృత దేహం లభ్యం కావడంతో దుగ్గొండి ఎస్. ఐ వెంకటేశ్వర్లు తన హెూం గార్డు రవీందర్ తో సంఘటన స్థలానికి చేరుకొన్నాడు... కాని పంటపొలాల్లో పడివున్న వృద్దురాలి మృతదేహాన్ని రోడ్డు పైకి ఎవరు కూడా తీసుక రాకపోగా చోద్యం చూస్తున్నారు. కాని భాధ్యతెరిగిన దుగ్గొంది ఎస్.ఐ తన హెూదాను సైతం పక్కన పెట్టి తానే స్వయంగా తనతో వచ్చిన హెూంగార్డ్ తో కల్సి పంట పొలాల్లో పడివున్న వృద్ధురాలి మృతదేహాన్ని రోడ్డుపై తీసుకవచ్చి పంచనామా నిర్వహించారు. వృద్దురాలి మృతదేహాన్ని బయటకి తీసుకరావడానికి రక్త సంబంధీకులు, బంధువులు సైతం ముందుకు రాకపోవడంతో ఖాకీ చొక్కా చాటున కరుకు గుండె కాదు... కారుణ్యం దాగి ఉంటుందని నిరూపించారు... దుగ్గొండి ఎస్. ఐ వెంకటేశ్వర్లు, హెూంగార్డు రవీందర్... ఈ ఇరువురు పోలీస్ అధికారులు స్పందించిన తీరు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడంతో పాటు జయహెూ పోలీస్... అంటున్నారు...

## సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్

**-డాక్టర్ టి సురేందర్ కు ఉత్తమ పర్యావరణ వేత్త అవార్డు 2024**

**హైదారాబాద్, చిక్కడపల్లి, తరంగాలు**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సిటీ కల్చర్ సెంటర్ కళాభారతి లో ఏర్పాటుచేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ప్రతిభా పురస్కారాలు 2024 గాను ఉత్తమ పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ, సహజ వనరుల సంరక్షణ సేవా విభాగంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ పర్యావరణ మిత్ర, విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్, ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ గ్రహీత, డాక్టర్ టి సురేందర్ కు ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు 2024 ను అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలూరి




కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంతర్జాతీయ గాన కళా రత్న స్వరకిన్నెర శారదా వరపుత్ర అవార్డ్స్ గ్రహీత డాక్టర్ చింతలపూడి త్రినాధరావు ఎడిటర్ సలాం తెలంగాణ పత్రిక ఎన్నికల వ్యూహకర్త సీఈవో విజయభారత్ పొలిటికల్ స్ట్రాటజీస్ డాక్టర్ గొట్టిపర్తి శ్రీనివాస గౌడ్ కరకములముల చే అవార్డును అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆలూరు విల్సన్, డాక్టర్ ఎన్ ఇందిర, టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ డాక్టర్ గూడూర్ హరినాథ్ ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ ఎస్ఎంసి చైర్మన్ బి కృష్ణగౌడ్ యూత్ ఫర్ సేవా డెంటల్ డాక్టర్ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుల సమావేశం

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముదిరాజ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి**

**తరంగాలు/నర్సంపేట ఆర్సీ:**

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకుల సమావేశం శారద ఫంక్షన్ హాల్ పెద్దమ్మ గడ్డ రోడ్డు ముఖ్యఅతిథి జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీష్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా నాయకుల సమావేశంలో బీసీ డీ నుండి బీసీఏకు గత ప్రభుత్వం సంక్షేమ మేనిఫెస్టోలో వచ్చిన హామీ మేరకు ప్రభుత్వంలో 52 లక్షల జనాభా ఉన్నప్పటికీ తెలంగాణ ప్రాంతాల్లో అన్ని రంగాల్లో వెనుకకు నెట్టబడ్డాము తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో కూడా ముందుండి పోరాటం చేశాము నిన్న నీటిపారుదల సంఘంలో మరియు ఇతర వృద్ధుల పైన ఆధారపడి జీవిస్తూ అత్యంత నిరుపేద స్థాయిలో ఉండి నిత్య ఉద్యమ రంగాల్లో కాక రాజకీయంగా కూడా చాలా వెనుకబడి




ఉన్నాము భారత రాజకీయ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికల 2023 అభయస్తం మేనిఫెస్టో దృష్టిలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వాగ్దానం చేసిన విధంగా అమలు చేయాలని సంఘాల్లో అభివృద్ధి చెందాలంటే బీసీడీ నుండి బిసిఏ కు మార్చాలని లేకుంటే మరో ప్రభంజనాన్ని బలోపేతం చేయడానికి ముదిరాజులు అందరం ఒకే మాటపై ఏకతాటిపై గ్రామాల నుండి బలోపేతం చేయడానికి ఇచ్చిన హామీ మేరకు మచ్చ సొసైటీ లో 1000 కోట్ల 75% సబ్సిడీ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి వరంగల్ జిల్లా యూత్ కన్వీనర్ కాట కుమారస్వామి చెన్నారావుపేట మండల అధ్యక్షుడు హంసభద్రయ్య నెక్కొండ మండలం అధ్యక్షులు కుంట సారయ్య ఉపాధ్యక్షులు ముద్ర పోయిన నాగరాజు సింగం వెంకటేశ్వర్లు కోల సతీష్ బండారు రవి గోవర్ధన కృష్ణ వర లక్ష్మణ్ కుంట సుభాష్ సింగం రాజు బండారు యాకయ్య నల్లబెల్లి మండలం నీల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463




# ఓవర్సీస్ ప్రీసేల్‌లో దుమ్మురేపుతున్న 'దేవర'

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' . జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గరపడటంతో ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుక్ స్టార్ట్ చేశారు మేకర్స్. అయితే అటు అడ్వాన్స్ బుక్ స్టార్ట్ చేశారో లేదో ప్రీసేల్‌లో 5 లక్షల టికెట్లు బుక్ అయినట్లు టీమ్ ప్రకటించింది. ఇక అమెరికాతో పాటు కెనడాలో కూడా ఈ సినిమా సత్తా చాటుతున్నట్లు చిత్రబృందం తెలపింది. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ను సెప్టెంబర్ 10న విడుదల చేయనున్నట్లు దేవర టీం ప్రకటించింది. ఈ ట్రైలర్ ఈవెంట్‌ను ముంబైలో భారీ ఎత్తున్న ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది.




# తమ్ముడి కోసం అక్క పోరాటం..

## అలియా భట్ 'జిగ్రా' ట్రైలర్ రిలీజ్

రాఖీ కట్టి తన అక్కకు ఏ కష్టం వచ్చిన చూసుకుంటాను అంటారు సోదరులు. కానీ ఇక్కడ తన తమ్ముడికి కష్టం వస్తే.. అతనికి ఎలాంటి హానీ జరగకుండా కాపాడుకుంటానని అలియా భట్ ఒక అక్కగా ప్రమాణం చేస్తుంది. రాకీ ఔర్ రాణి కియా ప్రేమ్ కహానీ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అలియా భట్ నటిస్తున్న తాజా చిత్రం 'జిగ్రా' . 'ఆర్చీస్' చిత్రంలో కీలక పాత్ర పోషించినవేదాంగ్ రైనా అలియా భట్ తమ్ముడిగా నటిస్తుండగా.. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమాకు మౌనిక ఓ మై డార్లింగ్ సినిమా ఫేం వసన్ బాల దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీని దసరా కానుకగా అక్టోబర్ 11న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ చూస్తే.. ఆపదలో ఉన్నతమ్ముడిని రక్షించుకోవడానికి ఒక అక్క చేసే పోరాటమే ఈ సినిమా అని తెలుస్తుంది. ఇక అలియా భట్ చాలా రోజుల తర్వాత కొత్త లుక్‌లో కనిపించింది.



# ఓటీటీలోకి రాబోతున్న 'ఆయ్'..

## -స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?


గీతా ఆర్ట్స్2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు నిర్మాణంలో తెరకెక్కిన తాజా చిత్రం ఆయ్ . ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు అంజి కంచిపల్లి దర్శకత్వం వహించాడు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా.. రూ.15 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా సెప్టెంబర్ 12 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవ్వనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ వెల్లడించింది ఈ సినిమా కథ విషయానికి వస్తే.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుంటాడు కార్తీక్ (నార్నె నితిన్). కరోనా వలన లాక్ డౌన్ రావడంతో తన సోంతఊరు అయిన అమలాపురం వస్తాడు. అయితే అమలాపురంలో వర్క్ ఫ్రం హోమ్ చేసుకుంటునే తన చిన్ననాటి ఫ్రెండ్స్ అయిన హరి(అంకిత్ కోయ), సుబ్బు(రాజ్ కుమార్ కసిరెడ్డి)తో కలిసి సరదాగా గడుపుతుంటాడు. అయితే అదే ఊరిలో ఉన్న పల్లవి (నయన్ సారిక)ని చూసి ఫస్ట్ లుక్‌లోనే ఇష్టం పెంచుకుంటాడు. అయితే ఊరులో ఉండే పల్లవికి సోషల్ మీడియాలో చలాకీగా ఉండడంతో పాటు కులం పట్టింపులు ఎక్కువ. అయితే కార్తీక్ తన కులం వాడే అనుకుని లవ్ చేస్తుంది. అయితే కార్తీక్ కులం వేరని తెలిసిన పల్లవి తన తండ్రి (మైమ్ గోపి) అతడిని చంపేస్తాడని దూరం పెడుతుంది. ఈ క్రమంలో కార్తీక్ ఏం చేస్తాడు. పల్లవి, కార్తీక్‌ల ప్రేమను పల్లవి తండ్రి ఒప్పుకుంటాడా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# అప్పట్లోనే హృదయం ముక్కలైంది..

## -రిలేషన్‌షిప్‌పై తమన్నా స్పందన

మిల్కీబ్యూటీ తమన్నా రిలేషన్‌షిప్ గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. తాను కూడా కొన్ని చేదు అనుభవాలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. టీనేజ్‌లోనే తొలిసారి ప్రేమలో పడ్డానని.. కొన్ని కారణాలతో అది వర్కౌట్ కాలేదని, తన జీవితంలో రెండు బ్రేకప్స్ ఉన్నాయని వెల్లడించారు. "ఇప్పటివరకూ రెండుసార్లు నా హృదయం ముక్కలైంది. ఆ సమయంలో నాకెంతో బాధగా అనిపించింది. టీనేజ్‌లో ఉన్నప్పుడే తొలి హార్ట్‌బ్రేక్ ఎదుర్కొన్నాను. ఒక వ్యక్తి కోసం నచ్చిన జీవితాన్ని వదులుకోవడం నాకు నచ్చలేదు. జీవితంలో ఏదో సాధించాలని కొత్త విషయాల గురించి అన్వేషించాలనేది నా భావన. ఆ కారణంతోనే ఆ బంధం నిలబడలేదు. ఆ తర్వాత మరో వ్యక్తితో కొంతకాలం రిలేషన్‌లో ఉన్నా. అయితే.. అతడు నాకు సెట్ కాడనిపించింది. ప్రతి చిన్న విషయానికీ అబద్ధం చెప్పేవాళ్లంటే నాకు ఇష్టం ఉండదు. అలాంటి వ్యక్తితో బంధాన్ని కొనసాగిస్తే పమాదం అని అర్థమైంది. అలా అది కూడా ముగిసిపోయింది" అని తమన్నా తెలిపారు. ప్రస్తుతం తమన్నా విజయ్ వర్మతో ప్రేమలో ఉంది. లస్ట్ స్టోరీస్ 2 సిరీస్‌లో వీరిద్దరూ కలిసి నటించారు. అప్పుడే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. త్వరలో ఈ జంట పెళ్లి పీటలెక్కే అవకాశం ఉంది. విజయ్ తనకు పర్ఫెక్ట్ మ్యాచ్ అని తమన్నా విశ్వసిస్తున్నారు. ప్రస్తుతం ఆమె దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నారు. 'స్త్రీ 2'లో స్పెషల్ సాంగ్ చేశారు. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న 'ఓదెల 2' చిత్రీకరణ దశలో ఉంది.





# లెహంగాలో అందంగా మెరిసిన సారా అలీ ఖాన్..

సారా అలీ ఖాన్.. ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న కుర్ర హీరోయిన్లలో ఒకరు. స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ కూతురిగా సినీరంగంలోకి అడుగుపెట్టిన సారా.. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది.ఆ తర్వాత బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.తాజాగా తన ఇన్ స్టాలో సారా షేర్ చేసిన ఫోటోస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. పర్పుల్ కలర్ లెహంగాలోనే ఎంతో అందంగా కనిపిస్తుంది సారా. ప్రస్తుతం ఈ పిక్స్ చూసి ఫిదా అవుతున్నారు నెటిజన్స్. పటౌడీ ప్రిన్సెస్ అంటే ఆమాత్రం ఉండాల్సిందే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా అంబానీ ఇంట్లో జరిగిన గణేష్ చతుర్థి వేడుకలలో సారా పాల్గొంది. పర్పుల్ కలర్ లెహంగాలో అందంగా తయారై కనిపించింది. వినాయక చవితి వేడుకలకు ముందు తన సోదరుడు ఇబ్రహీం అలీతో కలిసి ఫోటోలకు ఫోజులిచ్చింది. కోలీవుడ్ హీరో ధనుష్ నటించిన అత్రంగి రే సినిమాతో ఇటు సౌత్ ఇండస్ట్రీలోనూ సారాకు మంచి ఫాలోయింగ్ ఉంది. ప్రస్తుతం హిందీలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటిస్తున్న సారా.. తెలుగులో అవకాశం వస్తే నటించేందుకు రెడీగా ఉన్నట్లు సమాచారం

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com